ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
మంగళవారం | 19 నవంబరు, 2024 | పేజీలు : 05

## సమస్యలు పునరావృతం కాకుండా పని చేయాలి

### జిల్లా ఎస్పి కిరణ్ ఖరే



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ప్రజల ఫిర్యాదులు పునరావృతం కాకుండా పని చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా ఎస్పీ 15 పిర్యాదులు స్వీకరించి బాధితులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, చట్టపరిధిలోని సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని, ఫిర్యాదుదారులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని అన్నారు. ప్రజలకు చట్టపరంగా న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

## సమర్ధవంతంగా సర్వే

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**ప్రజాపక్షం/తరిగొప్పుల:** ప్రతి కుటుంబ సమగ్ర సమాచారాన్ని సేకరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఎన్యుమరేటర్లను ఆదేశించారు. సోమవారం మండలంలోని అబ్దుల్ నాగారం గ్రామంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ తీరుపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్లు సర్వేచేసే విధానం, ఫార్మ్‌లలో నమోదు చేసే ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారికి తరువాయి 3లో

## రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే గండ్ర సత్తన్న



**ప్రజాపక్షం/గణపురం:** రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు గణపురం మండల పరిధిలోని బుద్ధారం, గణపురం, గాంధీనగర్, మైలారం, కర్కపల్లి, లక్ష్మారెడ్డిపల్లి గ్రామాలల్లో ఐ.కే.పీ మరియు పీ.ఏ.సీ.ఎస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై, ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలల్లో విక్రయించాలని రైతులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం క్వింటాల్ వరి ధాన్యానికి రూ.2320 ఇస్తుందని, అదేవిధంగా, సాధారణ రకానికి రూ.2300 ఇస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా,క్వింటా సన్న ధాన్యానికి అదనంగా మరో రూ.500 బోనస్ కూడా ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలల్లో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రేపాక రాజేందర్, పీఏసీఎస్ చైర్మన్ కనిబోయిన కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ అశోక్, మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, గణపురం ఎంపిటిసి మోటు పతులు శివశంకర్ గౌడ్, నాయకులు గుర్రం తిరుపతి గౌడ్, బోనాల రాజమౌళి, మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ, డైరెక్టర్లు, మండలంలోని తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ ముఖ్య నేతలు, యంపీడీవో, యంఏవో, ఏఈవో మరియు ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నలు ఇబ్బంది పడొద్దు



**ప్రజాపక్షం/నెక్కొండ:** రైతన్నలు మీరు ఇబ్బంది పడకండి అధికారులను కొనుగోలుదారులను ఇబ్బంది పెట్టకండి అని టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరిష్ రెడ్డి లు సోమవారం మార్కెట్ యార్డులో ఐకెపి భాగ్యలక్ష్మి మహిళా గ్రూప్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా అన్నారు. వారు ఇరువురు మాట్లాడుతూ రైతులు పండించిన పంటను హార్వెస్టర్, మిషన్ తో పంట కోసి సందర్భంలో పంట ఎండిన తర్వాత తాలు లేకుండా చూసుకొని మార్కెట్కు తెచ్చి అధిక ధర పొందాలని అలాకాకుండా కొందరు రైతులు మిషిన్ల ద్వారా పంట కోయగానే నేరుగా మార్కెట్ యార్డ్ కు తెచ్చి అక్కడ ఆరబోసి మేము ఇన్ని రోజుల నుండి పడిగాపులు కాస్తున్నాం. మా కాంటాలు పెట్టడం లేదు అని బదనం చేయకూడదని మీరు పంట శుద్ధి చేసుకుని మ్యాచర్ వచ్చేలా చూసుకుని వెంటనే డబ్బులు మీ ఖాతాల్లో జమ అయ్యేలా చూసుకోవాలే కానీ మీరు ఇబ్బంది పడి కొనుగోలుదారులను ఇబ్బంది పెట్టకూడదని వారు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి స్థానిక శాసనసభ్యుడు దొంతి మాధవరెడ్డి లు రైతుల సంక్షేమం కోసం చేస్తున్న కృషిలో భాగమే, సన్నవడ్లకు ఒక క్వింటా కు 500 రూపాయలు మీ దాన్యం కాంటాలు పెట్టిన రెండు రోజుల్లోనే బోనస్ డబ్బులు మీ ఖాతాలో జమ అవుతాయని, వారు అన్నారు కొనుగోలు దారులు భాగ్యలక్ష్మి మహిళా సంఘం వారు సైతం కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే లారీ ల ద్వారా మిల్లులకు చేర్చాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, ఎస్సై మహేందర్, ఐకెపి ఏపిఎం శ్రీనివాస్, సిసి రవీందర్, మార్కెట్ కార్యదర్శి కృష్ణ మీనన్గా రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి, ఎండి ఖలీల్, బొమ్మెరమైన రమేష్ యాదవ్, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు మార్త లావణ్య, భాగ్యలక్ష్మి వివో అధ్యక్షురాలు రాస మల్ల శ్రీదేవి, విఓఏ ల మండల అధ్యక్షుడు ఏకాంబరం, కొంకాల సతీష్, పెండ్యాల శ్రీలేఖ, మార్కెట్ సిబ్బంది భాస్కర్, పెండ్యాల శ్రీనివాస్, మహమ్మద్ రహీం, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు రామారాపు శిరీష రాము, కక్కెర్ల రాధిక మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగం ప్రశాంత్, కొల్లు సుబ్బారెడ్డి, రావుల మధుకర్ రెడ్డి, మాజీ ఎంపిటీసీ సభ్యుడు ఈదునూరి ప్రభాకర్, రామలింగేశ్వర ఆలయ డైరెక్టర్ గుంటుపల్లి ప్రభాకర్, తాళ్లపల్లి భాస్కర్, వనం ఏకాంతం, మహమ్మద్ హమీద్, అఫ్జల్, మహిళలు, రైతులు, మహిళా సంఘాల నేతలు, దాదువాయిలు, హమాలీలు,తదితరులు పాల్గొన్నారు.



### డిగ్రీ కళాశాలల్లో అన్ని పరీక్షల

## బహిష్కరణ.. నిరవధిక బంద్

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** డిగ్రీ కళాశాలల అన్ని పరీక్షలను బహిష్కరిస్తున్నట్లు, కళాశాలలను నిరవధికంగా బంద్ చేస్తున్న కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌కు డిగ్రీ కళాశాలల యాజమాన్యం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గడిచిన రెండేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఫీజు రీఎంబర్స్‌మెంటు బకాయిలు విడుదల కాకపోవడం, ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలోను ఉన్నత విద్య పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. ఆర్‌టీఎఫ్ ఫీజు బకాయిల గురించి ఎన్ని సార్లు మంత్రులు, అధికారుల చుట్టూ తిరిగినా, ముఖ్యమంత్రిని ఎన్ని సార్లు కలుద్దామని ప్రయత్నించినా కనీసం సమయం ఇవ్వకపోవడం, మంత్రులు, అధికారులు, ముఖ్యమంత్రి విద్యా సంస్థల సమస్యను వినే ప్రయత్నం చేయకపోవడం, ఫీజు బకాయిలు ఒక్క రూపాయి విడుదల కాకపోవడంతో 90 శాతం కళాశాలలు గత 4, 5 నెలలుగా జీతాలు ఇవ్వలేని, భవనాల అద్దెలు చెల్లించలేని, వడ్డీల భారతంతో కొత్త అప్పులు పుట్టలేని పరిస్థితుల్లో కళాశాలలు నడపడం భారం అయి ఉన్నామన్నారు. 7 లక్షల మంది డిగ్రీ, పీజీ విద్యార్థులు నష్టపోకుండా ఇన్ని రోజులు నెట్టుకొచ్చామన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో దసరా లోపు తరువాయి 3లో

# పేద ప్రజల సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి** ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈ బీసీ వర్గాల పేదల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్మ సమాజ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తూరు రవీందర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షుడు కొత్తూరు రవీందర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో 90 పైన పేద మధ్యతరగతి వర్గాలైన బిసి, ఎస్‌సి, ఎస్‌టి, ఈబిసి ప్రజలు ఉన్నారని, అంటే దాదాపు ఒక కోటి కుటుంబాలు ఉన్నాయి నేడు వీరు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రధానంగా విద్యా, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు, ఈ 5 సమస్యలను పరిష్కరించడం ద్వారా తెలంగాణ ప్రజలంతా సుఖ: సంతోషాలతో, శాంతి, సామరస్యాలతో జీవిస్తారన్నారు. ప్రజలందరికీ కేజీ నుంచి పీజీ వరకు నాణ్యమైన ఉచిత విద్యను అందించాలి ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత వైద్యం అందించి సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించి ప్రాణాలను కాపాడాలి ప్రతి గ్రామములలో ఆధునిక హాస్పిటల్ నిర్మించాలని డిమాండ్ చేశారు. ఆర్థిక స్థితిని మెరుగుపరచాలి అర్హులైన వారందరికీ సాగునీటి సౌకర్యముతో ఒక ఎకరం వ్యవసాయ భూమిని ఇవ్వాలి. అర్హులైన వారందరికీ 200 గజాల స్థలంలో నాలుగు గదులు ఇల్లుని నిర్మించి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కండె రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా కోశాధికారి చిలపాక నాగరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు కుర్రి స్వామినాదన్, గుండ్ల ఓంకార్, రత్న రమేష్, బండారి దశరథం, బోయిని ప్రసాద్, చెరుపెల్లి నవీన్, లాపాక రవి, రవీందర్ లు పాల్గొన్నారు.




## ధాన్యాన్ని రోడ్లపై ఆరపోయడం చేస్తే చర్యలు



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** వరి ధాన్యాన్ని, రోడ్లపై ఆరా పోయడం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శ్రావణ్ కుమార్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రోడ్లపై వరి ధాన్యాన్ని ఆరపోయడం వల్ల, రోడ్డుపై వెళ్లే వాహనాలకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వారు తెలిపారు. రైతులందరూ గమనించి, రోడ్డుపై ఉన్న వరి ధాన్యాన్ని, కాళీ చేయవలసిందిగా, రైతులందరికీ, కోరుతున్నారు. రైతులందరూ తమ వ్యవసాయం బావుల వద్ద, వరి ధా న్యాలు, ఆరబెట్టుకోవాలని వారు అన్నారు. లేని చో, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయంపై రైతులందరూ గమనించి, రోడ్డుపై ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలన్నారు.

## ఏ సమస్యలున్నా సంప్రదించండి

### మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** ఏ సమస్యలున్నా ప్రజలు తనను సంప్రదించవచ్చని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు అన్నారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే కొండా మురళీధర్‌రావు ఓ సిటీలోని క్యాంపు ఆఫీసులో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వివిధ వర్గాల ప్రజలు క్యాంపు ఆఫీస్‌కు చేరుకొని తమ సమస్యలు కొండాకు విన్నవించారు. వారి సాధక బాధకాలను సహృదయంతో విన్నారు. సంబంధిత అధికారులతో అప్పటికప్పుడే ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. అవసరార్థులు పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరగాల్సినవసరం లేకుండా వీలైనంత త్వరగా పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు మాట్లాడుతూ.. ఏ సమస్యలున్నా ప్రజలు తనను సంప్రదించవచ్చునన్నారు. సమస్యల పరిష్కారం దిశగా అధికారుల నుంచి సరైన స్పందన లేనిపక్షంలో తనకు తెలియచేయాలన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతీ ఒక్కరికీ న్యాయం జరుగుతుందని కొండా స్పష్టం చేశారు. బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో సంక్షేమ పథకాలను అమలుచేస్తుందన్నారు.

## ఇచ్చే రుణమేమో కానీ ఇబ్బందులే ఎక్కువ

**ప్రజాపక్షం/నెక్కొండ:** సన్న కారు, చిన్న కారు, రైతులు పంట రుణాల కోసం బ్యాంకులకు వెళితే బ్యాంకు అధికారులు ఇచ్చే రుణ మేమో కానీ రైతులు ఇబ్బందులే ఎదుర్కొంటున్నారు. రైతు చేత నో డ్యూ సర్టిఫికెట్ తెచ్చుకోమని ఒక కాగితం రైతు మోహాన పడేసి చేతులు దులుపుకుంటున్నారు. దీంతో ఆ రైతు ఆ కాగితం పట్టుకొని మండలం కాకుండా వేరే మండలాలు వేరే బ్యాంకులకు వెళ్లి నో డ్యూ సర్టిఫికెట్ కోసం రైతులు చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు. సందెట్లో సడే మియా అన్నట్టుగా కొన్ని బ్యాంకులు వంద రూపాయలు నో డ్యూ సర్టిఫికెట్ కోసం చాలాణ కట్టమని చార్జీల రూపేణా అదనంగా వంద రూపాయలు రైతుల నుండి వసూలు చేస్తున్నారు. ఇన్ని బ్యాంకులు తిరిగి అన్ని బ్యాంకులలో అప్పు లేనట్టుగా సర్టిఫికెట్ తేవడం కోసం రైతుకు రమారమి నెల రోజుల పైనే పడుతున్నది. ఇక ఆ బ్యాంకు వారు ఇచ్చే రుణం, రైతుకు సరైన సమయంలో అందడం లేదు, ప్రభుత్వం, లీడ్ బ్యాంకు అధికారుల, ఆశయాలు ఆలోచనలు నీరుగారి పోతున్నాయి. ఇతర మండలంలోని బ్యాంకుల నుండి ఇలా సర్టిఫికెట్ తెమ్మని కుంటి సాకులు చూపి, తిప్పడం సమంజసం కాదంటున్న రైతులు, ఇప్పటికైనా బ్యాంకు అధికారులు, ఈ విధానాన్ని మార్చుకోవాలని రైతులు కోరుతున్నారు. ఇలా చెన్నారావుపేట, నెక్కొండ, మండ లాల లోని బ్యాంకు అధికారులు చేస్తున్నట్టు రైతులు ఆరోపిస్తున్నారు.

## హభుమకొండలో ఐఎఎల్ తెలంగాణ రాష్ట్ర రెండో మహాసభలు




**ప్రజాపక్షం/సిరిసిల్ల :** హభుమకొండలో ఈ నెల 30,డిసెంబర్ 1న జరిగే భారత న్యాయవాదుల సంఘం ఐఏఎల్ తెలంగాణ రాష్ట్ర రెండో మహాసభలను జయప్రదం చేయాలని ఐఏఎల్ తెలంగాణ రాష్ట కమిటీ సభ్యులు కొత్తపల్లి చిరంజీవి కోరారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కోర్ట్ బార్ అసోసియేషన్ రూమ్ లో రాష్ట్ర మహాసభల వాల్పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి జి సంజీవరెడ్డి, టి వెంకటి, ఐఏఎల్ నాయకులు మెరుగు సుభాష్, వెంకటరమణ, మహేష్ గౌడ్, వసంతం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తపెల్లి చిరంజీవి మాట్లాడుతూ హనుమకొండ లోని హరిత కాకతీయ హోటల్లో రెండు రోజులపాటు సభలు జరగనున్నాయని అన్నారు. ఈ మహాసభలకు హైకోర్టు జడ్జీలు,జిల్లా న్యాయమూర్తులు, ఐఏఎల్ జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులు పాల్గొనున్నారని, కావున ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.

## విద్యార్థుల అభిరుచిని ప్రోత్సహించడంలో ఉపాధ్యాయుల కృషి




**ప్రజాపక్షం/మహాదేవపూర్:** విద్యార్థుల అభిరుచిని గుర్తించి ప్రోత్సహించి తీర్చిదిద్దడానికి ఉపాధ్యాయులు కృషి చేస్తారని ప్రభుత్వ బాలుర పఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజి రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న ముద్దిరాల శివ నవదీప్ ఇటీవల జయశంకర్ జిల్లాలో జిల్లాస్థాయి యువజన కళోత్సవ్ లో భాగంగా నిర్వహించిన చిత్రలేఖనంలో పాల్గొని జిల్లాస్థాయి మొదటి బహుమతి పొంది రాష్ట్రస్థాయికి ఎంపికైన సందర్భంగా పాఠశాల విద్యార్థి ముద్దిరాల శివ నవదీప్ ను ఉపాధ్యాయులు అభినందించారు.అనంతరం ప్రధానోపాధ్యాయుడు రాజి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పఠశాల విద్యార్థి రాష్ట్ర స్థాయికి ఎంపికవ్వడం అభినందనీయమని అన్నారు.కళలు సృజనాత్మకతను పెంచుతాయని,విద్యార్థులుచదువుతో పాటు వివిధ రకాల కళల్లో ఆసక్తి కలిగి ఉండాలని అన్నారు.విద్యార్థుల అభిరుచిని గుర్తించి వారిని తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుడు ప్రభాకర్ రెడ్డి కృషి ఉన్నతమైందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని సూర్య తండా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాజా మాజీ ఎంపీటీసీ మునావత్ వెంకన్న కుమారుడు నరేష్ కుమార్ నవ్య వివాహ వేడుకలో, ఇటీవల వివాహం అయిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మునావత్ పులిసింగ్ కుమారుడు వినోద్ చైతన్య లను సోమవారం మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ నేత పరిపాటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్, జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, జినుగు అనిమిరెడ్డి, రంగు కుమార్ గౌడ్, పూస మధు, ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి, జాజు నాయక్, అశ్రఫ్ పాషా, ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య



**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య కోరారు. సోమవారం వర్ధన్నపేట మండలంలోని కడారిగూడెం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు పండించిన పంటకు ప్రజా ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయంచకుండా తమ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి అధిక రాబడిని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, మైనారిటీ విభాగం రాష్ట్ర నాయకులు మహ్మద్ చోటు, కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, కుల్ల యాకాంతం,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజ మల్లారెడ్డి, రామ చంద్రారెడ్డి, యాకుబ్ రెడ్డి, గుంటి కుమారస్వామి, స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్నదానం



**ప్రజాపక్షం/ నర్సంపేట :** స్థానిక నర్సంపేట పట్టణంలోని సోమవారం శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి సేవ చారిటబుల్ ట్రస్ట్, నర్సంపేట ఆలయ కమిటి ఆధ్వర్యంలో ఐదోవ రోజు మండల పూజకార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. తాంత్రిక పూజల నడుమ కన్నుల పండుగగా పూజలు చేపట్టారు. ఆలయ కమిటి చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆదేశాల మేరకు ఆలయ అధ్యక్షులు కమిటీ బృందం కార్యనిర్వహణలో మహా అన్నదానం కార్యక్రమం చేపట్టారు. మహ అన్నదానంలో దాతలుగా చకిలం కృష్ణమూర్తిశారద, బాదం విజయ్ కుమార్ వనితలఆధ్వర్యంలో ఆలయం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా, ఆలయ అధ్యక్షులు సైఫ సురేష్, చింతల కమలాకర్ రెడ్డి, దొడ్డ రవీందర్ గుప్తా,మాదారపు చంద్రశేఖరం గుప్తా, శ్రీరామ్ ఈశ్వరయ్య, భూపతి లక్ష్మీనారాయణ, రాజశేఖర్, బండారుపల్లి చెంచారావు, పాలకుర్తి శ్రీనివాస్ వజినేపల్లి శ్రీను, పాల్గొన్నారు.

# కాళేశ్వరం క్షేత్రంలో కార్తీక భక్తుల సందడి



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ శైవక్షేత్రమైన కాళేశ్వరం క్షేత్రంలో కార్తీక సోమవారం సందర్భంగా భక్తుల సందడిగా మారింది. మహాదేవునికి ప్రీతికరమైన కార్తీక సోమవారం కావడంతో వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులతో క్షేత్రంలో భక్తుల రద్దీ భారీగా పెరిగింది. క్షేత్రానికి తరలివచ్చిన భక్తులు ముందుగా త్రివేణి సంగమ తీరం వద్ద గోదావరిలో కార్తీక స్నానాలు ఆచరించి, తీరంలో కార్తీక దీపాలు వదిలారు. ఇసుకతో సైకత లింగాలు ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారికి భారీ సంఖ్యలో భక్తులు ప్రత్యేక అభిషేకాలు ఆచరించగా, ఆలయ ప్రాంగణంలోని ఉసిరి, మారేడు చెట్ల వద్ద 365, లక్షవత్తులతో దీపాలు వెలిగించి ప్రదిక్షణలు చేసారు. ఉసిరికాయ పైన వత్తులు వెలిగించి ఆలయ అర్చకులకు దీపదానాలు సమర్పించారు. ఆలయంలో సోమవారం భక్తులు ఆచరించిన వివిధ ప్రత్యేక పూజలు, లడ్డూ ప్రసాదాల విక్రయాలపై ఆలయానికి రూ.4 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ వర్గాలు వెల్లడించాయి.

**వైభవంగా గోదావరి హారతి**

కార్తీకమాసం సందర్భంగా కాళేశ్వరంలోని త్రివేణి సంగమం తీరం వద్ద దేవస్థానం ఆధ్వర్యంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న గోదావరి హారతి ఆలయ అర్చక బృందం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు బుర్రి శ్రీనివాస్, ఆలయ అర్చక బృందం, సిబ్బంది,మహిళలు,భక్తులు పాల్గొన్నారు.

## బాలిక అదృశ్యం

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని గుండ్లసాగర్ గ్రామానికి చెందిన దాసరి కుమార్ 17/11/2024ఆదివారం రోజున తనకూతురును ఇంటివద్ద ఉంచి రోజువారి వ్యవసాయ పనులని మిత్తం తనభార్యతో భావివద్దకు వెల్లి వ్యవసా యపనులు చూసుకొని మధ్యాహ్నం ఇంటికి వచ్చేసరికి తనకూతురు కనబడుటలేదని చుట్టప్రక్కలవారిని, బంధువులను సంప్రదించగా ఎవ్వరూ ఆచూ కి తెలుపకపోవడంతో 18/11/2024 సోమవా రం రోజున బాలిక తండ్రి దాసరి కుమార్ అబ్దుల్‌నాగారంకు చెందినశ్రీధర్‌పై అనుమానం ఉందని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసునమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగుతుందని ఎసై ఎ సురేష్ తెలిపారు. ముదస్తుగా ఒకరి అరెస్టు.... విధినిర్వహణలో భాగంగా 18/11/2024 ఉదయం 8 గంటల సమయంలోహెడ్ కానిస్టేబుల్ డి మొగిళి 1525 సిబ్బంది pc3924 తోకలిసి వేలేరు మండలకేంద్రంలో పెట్రోలింగ్ చేయుచున్న సమయంలో అంబేద్కర్ చౌరస్థాలో కనిపించిన లావుడ్య నరేష్ 30 సంవత్సరాలు గ్రామం జిల్లెల్లగడ్డ, మండలం హుస్నాబాద్, జిల్లా సిద్దిపేట ఎస్‌టి కులానికి చెందిన వ్యక్తి ఇటీవలే ఎస్‌సి,ఎస్‌టి కమీషన్ లగచర్ల గ్రామాన్ని సందర్శించివారి భూముల్లో ఫార్మా కంపనీ స్థాపనకు ముందు వేలేరుమండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తాడనే ఉద్దేశంతో ముందస్థుగా లావుడ్య నరేషన్‌ను కస్టడికి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించడం జరిగిందని ఎసై ఎ సురేష్ తెలిపారు.

## ప్రశాంతంగా గ్రూప్-3 పరీక్ష

### పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఎస్‌పి కిరణ్ ఖరే



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సోమవారం నిర్వహించిన రెండో రోజు గ్రూప్3 పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రూప్3 పరీక్షా కేంద్రాన్ని ఎస్పీ కిరణ్ ఖరే ఆకస్మికంగా సందర్శించి, పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించి, భద్రతా ఏర్పాట్లపై పోలీసు అధికారులకు తగు సూచనలు చేశారు. గ్రూప్ 3 పరీక్షలు ప్రశాంతంగా ముగియడంతో బందోబస్తులో పాల్గొన్న పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పి అభిన ందించారు.

## నేడు వరంగల్‌కు వెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :**నేడు వరంగల్ లో రాష్ట్ర. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించనున్న ప్రజాపాలన ప్రజా విజయోత్సవ సభకు జిల్లా నుండి మహిళలు వరంగల్ వెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం క్యాంపు కార్యాలయం నుండి రెవెన్యూ, డిఆర్డీఏ, పంచాయతి రాజ్, ఆర్టీసీ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరంగల్ వెళ్లే సభ్యుల లైన్ లిస్ట్ తయారు చేయాలని ఆదేశించారు. ప్రతి బస్సుకు పర్యవేక్షణకు లైజన్ అధికారి, పోలీస్ సిబ్బందిని నియమించాలని తెలిపారు. అల్పాహార, భోజన ఏర్పాట్లు చేయాలని సూచించారు. మధ్యాహ్నం 12 గంటలకు వరంగల్ సభా స్థలికి చేరుకోవాల్సి ఉన్నందున ఉదయం 10 గంటలకు జిల్లా నుండి బస్సులు బయలుదేరే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి బస్సుకు ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని అ న్నారు. అలాగే వెళ్తున్న సభ్యులకు గుర్తింపు కార్డులను జారీ చేయాలని పేర్కొన్నారు. బస్సులో ఎంతమంది వెళ్తున్నారో పకడ్బందీ జాభితా ఉండాలని, తిరిగి క్షేమంగా గమ్యం చేరే వరకు అత్యంత జాగ్రత్తగా ఉండాలని అధికారులను ఆదేశించారు. డిఆర్డీఓ సమన్వయం చేయాలని సూచించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్డీఓ అవినాష్, ఆర్టీసీ డీఎం హిందూ, అన్ని మండలాల ఎంపిడిఓ లు తదితరులు. పాల్గొన్నారు.

## ఫిర్యాదులు సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి జిల్లా అధికారులు అత్యంత ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమస్య పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న ప్రజావాణి నుండి కూడా జిల్లాకు సంబంధించి నటువంటి దరఖాస్తులు రావడం జరుగుతుందని, అట్టి దరఖాస్తులు వారం రోజుల్లో పరిష్కరించి ప్రజావాణి వెబ్ సైట్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులు సత్వర పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు వారి వారి కార్యాలయ పరిధిలో ప్రత్యేకంగా నోడల్ అధికారిని నియమించుకోవాలని ఆదేశించారు. సమస్య పరిష్కారానికి అందచేసిన దరఖాస్తుదారునికి సమస్య పరిష్కార స్వభావంపై లిఖితపూర్వకంగా సమాచారం అందించాలని ఆయన పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం చాలా ముఖ్యమైనదని దరఖాస్తులు పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన తెలిపారు. నేడు జిల్లా నలుమూలల నుండి 52 మంది ప్రజావాణిలో తమ సమస్యలను పరిష్కరించాలని దరఖాస్తులు ఇచ్చినట్లు పేర్కొన్నారు. సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సభకు భారీగా మహిళలను తరలిస్తున్నాం

**ప్రజాపక్షం/ఆత్మకూరు:** సిఎం రేవంత్‌రెడ్డి పాల్గొనే మహిళా శక్తి సభకు మహిళా సంఘాల సభ్యులను 10 బస్సుల్లో తరలిస్తున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆత్మకూరు ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఒ క్కొక్క బస్సులో 45 మంది చొప్పున 10 బస్సుల్లో 450 మంది మహిళా సంఘాల సభ్యులను వారికి అన్ని సౌకర్యాలతో సీఎం సభకు తరలిస్తున్నామన్నారు. వారికి రక్షణగా పోలీసులు, వైద్య సిబ్బంది ఉంటారన్నారు. పీఓ రాజిరెడ్డి పాల్గొన్నారు.

## నిశ్చితార్థం కార్యక్రమానికి హాజరైన ప్రజా సేవకుడు

**ప్రజాపక్షం/మహాదేవపూర్:**కాటారం మండల కేంద్రానికి చెందిన బొమ్మన శ్రీనివాస్ రెడ్డికూతురి నిశ్చితార్థం కార్యక్రమానికి సోమవారం మహాదేవపూర్ మండల ప్రజాసేవకుడు గుడాల శ్రీ నివాస్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాం గ్రెస్ సీనియర్ నాయకుడు వెన్నపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా డైరెక్టర్ కొణతం దిలీప్ అరెస్ట్ అక్రమమం

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** బిఆర్‌ఎస్ పార్టీ సోషల్ మీడియా డైరెక్టర్ కొణతం దిలీప్ అరెస్ట్ అక్రమమం అని జనగామ ఎంఎల్‌ఎ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆయన అరెస్ట్‌ను తీవ్రంగా ఖండించారు. గత ఏడాది కాలంగా బిఆర్‌ఎస్ సోషల్ మీడియా కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి అరెస్టల ద్వారా భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. కోణతం దిలీప్‌ను వెంటనే విడుదల చేయాలి డిమాండ్ చేశారు.

## సమర్ధవంతంగా సర్వే

(మొదటి పేజీ తరువాయి)

ఎటువంటి పొరట్లకు తావులేకుండా పక్కాగా ప్రతి కుటుంబం సగ్ర సమాచారాన్ని సేకరించి నమోదు చేయాలని, సేకరించిన సమాచార ఫార్మ్‌లను గోప్యంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. అనంతరం కలెక్టర్ గ్రామంలోని ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. కేంద్రంలో రైతులు ఆరబోయిన ధాన్యం తేమశాతాన్ని, కొనుగోలు రిజిస్టర్లను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ తనిఖీలలో కలెక్టర్ వెంట తహశిల్దార్ నాగేశ్వర చారి, ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, ఎంపీవో, కార్యదర్శి, ఎన్యుమరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలల అన్ని పరీక్షల బహిష్కరణ.. నిరవధిక బంద్

(మొదటి పేజీ తరువాయి)

ఫీజు బకాయిలు చెల్లించకుంటే రాష్ట్రంలోని అన్ని ప్రయివేటు కళాశాలలు దసరా సెలవులు పూర్తయినా.. కళాశాలలు తెరవలేని పరిస్థితుల నేపథ్యంలో వాటిని తెరవలేమని అభ్యర్థి, దసరా లోపు ఇవ్వకపోవడం వల్ల దసరా తరువాత 14.10.2024 నుంచి కళాశాలల బంద్ చేయడం జరిగిందన్నారు. అక్టోబరు 17న ఎడ్యుకేషన్ సెక్రటరీ బుర్ర వెంకటేశం రాష్ట్ర యాజమాన్య సంఘ ప్రతినిధులను పిలిచి మాట్లాడుతూ.. నేను ముఖ్యమంత్రి మాటగా చెపుతున్నాను. ఫీజులు అతి త్వరలో వారం లోపే విడుదల చేస్తామని హామీ ఇచ్చి కళాశాలల బంద్ విరమింపచేశారు. కాని నెల రోజులు గడుస్తున్నా ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడం, యాజమాన్యాల అందరి పరిస్థితి ఇంకా దయనీయం అవడం, మళ్లీ భవన యాజమాన్యాల అద్దె ఒత్తిడి పెరగడం, జీతాలు ఇవ్వని కారణంగా సిబ్బంది సహకరించకపోవడం ఇలా ఎన్నో కారణాల దృష్ట్యా కళాశాలలను నడపలేని అనివార్య పరిస్థితుల్లోకి యాజమాన్యాలను ప్రభుత్వమే నెట్టి వేసిందన్నారు. కావున కళాశాలలు ఆర్‌టీఎఫ్ బకాయిలు అన్నీ వచ్చిన తరువాతనే కళాశాలలను తెరవాలని తెలంగాణ రాష్ట్రంలో అన్ని యూనివర్సిటీ యాజమాన్యాలందరు కలిసి నిర్ణయించుకుని ఈనెల 19 నుంచి కళాశాలలు నిరవధిక బంద్ చేస్తామన్నారు. అన్ని సెమిస్టర్ పరీక్షలను నిర్వహించలేమని తెలుపుతున్నామన్నారు. కావున ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆర్‌టీఎఫ్ బకాయిలు వెంటనే విడుదల చేయించి కళాశాలల మనుగడ కొనసాగేలా ప్రయత్నం చేయాలని విన్నవిస్తున్నామన్నారు.

## కార్తిక సోమవారం పూజలు



**ప్రజపక్షం/వెంకటాపూర్ :** మండలంలోని పాలంపేట గ్రామంలోని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రామప్ప దేవాలయంలో సోమవారం భక్తులతో సందడిగా మారింది, కార్తీక మూడో సోమవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అభిషేకాలు అర్చనలు లు స్వామివారికి జరిపించారు. ఆలయ అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు, మహిళా భక్తులు మారేడు మామిడి చె ట్ల కింద దీపాలను వెలిగించి భక్తిశ్రద్ధలను చాటుకున్నారు, ఆలయ విశిష్టతను టూరిజం గైడ్స్ ద్వారా తెలుసుకొని ఆనందం వ్యక్తంచేశారు గ్రామప్రజలు సందర్శించిబోటింగ్ చేస్తూ ఉల్లాసంగా గడిపారు.

## వ్యవసాయ విద్యార్థులకు పామ్ హాలిడేపై అవగాహన



**ప్రజాపక్షం/దామెర:** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పులుకుర్తి రైతు వేదికలో సోమవారం వరంగల్ వ్యవసాయ కళాశాల నుంచి శాస్త్రవేత్తలు, వ్యవసాయ విద్యార్థులు ఫామ్ హాలిడేపై సర్వే నిర్వహించారు. వ్యవసాయంలో పెట్టే పెటుబడుల గురించి ఆదాయ, వ్యయాల గురించి తెలుసుకున్నారు. అలాగే యాసంగి పంటలపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంటు ప్రొఫెసర్ అర్చన, వ్యవసాయ విస్తరణ అధికారి రామకృష్ణ, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యా వైజ్ఞానికి ప్రదర్శన 2024—25

**ప్రజాపక్షం/సంగారెడ్డిప్రతినిధి :** పాఠశాల విద్యా శాఖ సంగారెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 21. 22, 23 తేదిలలో జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన ,జిల్లా స్థాయి ఇన్స్పైర్ అవా ర్డుల ప్రదర్శన నిర్వహించను న్నారు. దీనికి సంబంధించి స్థానిక సెయింట్ ఆం టోని ఉన్నత పాఠశాల శాంతినగర్ లో 11 కమిటీల కన్వీనర్లు కోకన్వీనర్లతో రెండవ అవగా హన సమా వేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంద ర్భంగా సెయింట్ ఆంథోని శాంతి నగర్ పాఠశాలను విద్యాశాఖ అదికారి సందర్శించడం జరిగింది. ఈ సంవత్సరం జరగబోయే వైజ్ఞానిక ప్రదర్శనకు సంబందించి 11 కమిటీలను నియమించడం జరి గింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ 11 కమిటీల కు సంబందించి ముందస్తుగా ఎలా సన్నద్ధం అయ్యారో ఒక్కో కమిటీ వారితో మాట్లాడడం జరిగిందని 21వ తేది రోజు వైజ్ఞానిక ప్రదర్శనకు సంబం దించిన రిజిస్ట్రేషన్ కార్యక్రమం ఉదయం 7.30 నుండి ప్రా రంభం అవుతుందని విద్యార్థు లందరూ కూడా తమకు సం బందించిన సబ్ థీమ్స్ వారిగా కేటాయించబడిన కౌంటర్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలి యజేశారు. అదే విధంగా కరెం టుకు సంబందించిన ఎగ్జిబిట్స్ ఉన్న వారు ఎక్స్‌టెన్షన్ బాక్స్ తమతో పాటు తెచ్చుకోవాలని తెలి యజేశారు. ఈ కార్యాక్ర మంలో జిల్లా విద్యాశాఖ అదికారి ఎస్ వెంకటేశ్వర్లు తో పాటు జిల్లా సైన్స్ అధికారి సిద్దారెడ్డి ,మాజీ సైన్స్ అధికారి విజయ్ కుమార్ ,నోడల్ అధికారి లింబాజీ సంగారెడ్డి మండల విద్యాధికారి విద్యాసాగర్, కోహిర్ మండల విద్యాధికారి ,ప్రింట్ మీడియా కన్వీనర్ జాకీర్ హుస్సేన్‌లు పాల్గొన్నారు.



## మహిళలకు వాయినాల సమర్పణ

### దీప దానాలు చేసిన మహిళలు

**ప్రజాపక్షం/గణపురం :** కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో కార్తీకమాస ఉత్సవాలను పుర స్కరించుకొని కార్తిక సోమవారం పర్వదినం సందర్భంగా స్వామివారికి రుద్రాభిషేకం నిర్వ హించారు. ఉదయం గణపతి పూజతో అర్చకులు జూలపల్లి నాగరాజు పూజా కార్యక్ర మాలను ప్రారంభించారు. అనంతరం నందీ శ్వర పూజ స్వామి వారికి ప్రత్యేక అలంకరణ, లలిత నర్సింగ్ హోమ్ నిర్వాహకులు డాక్టర్ రాజేశ్వర ప్రసాద్, లలితా దేవి దంపతుల ఆధ్వర్యంలో మహిళలకు వాయినాలు సమ ర్పించారు. అదే విధంగా మహిళలు దీపదా నాలు చేశారు. పూజా కార్యక్రమాల అనం తరం అర్చకులు నాగరాజు భక్తులకు తీర్థ ప్రసాదాలను ఆశీర్వచనాలను అందజేశారు.

## ముదిరాజ్ మహాసభ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/పాలకుర్తి:** తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాల ప్రపంచ మత్స్యకా రుల దినోత్సవ సం దర్భంగా వాల్‌పోస్టర్‌ని ఆ సంఘం నాయకులు సోమవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు మాచర్ల ఎల్లయ్య, నాయకులు నీరటి చంద్రయ్య, దాసరి మధు, దాసరి యాకయ్య, నీరటి సోమయ్య, సీహెచ్ సోమయ్య, సత్తయ్య, మనోహర్, రాములు, శ్రీనివాస్, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కారం

### జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి :** ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్క రించాలని జిల్లా అద నపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించారు. ప్రజా వాణి కార్యక్రమానికి 42 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధప్రాంతాలనుండి వచ్చి న ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తో పాటుగా డిఆర్ ఓలకు విన్నవిస్తూ ఆర్జీలు సమర్పించారు. కాగా ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీ లన జరుపుతూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్య క్రమంలో వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## వండర్లా పిక్నిక్ టూర్స్‌కి విద్యార్థినీ, విద్యార్థులు



**ప్రజాపక్షం/ సదాశివపేట:** సదాశివపేట పట్టణంలోని రావుస్ గ్రూప్ ఆఫ్ స్కూల్ లో నవంబర్ 18వ తేది వి ద్యార్థిని విద్యార్థులతో ఉపాధ్యాయులు అందరూ కలిసి వండర్లా టూర్ పిక్నిక్ వెళ్లారు. ఈ పిక్నిక్ ప్ర యాణాన్ని జెండాను ఊపి తరుపరి ప్రిన్సి పాల్ వీనా దరి మాట్లా డుతూ పిల్లలకు చదువు కాకుండి ఆటపాట లతో పాటు చిన్న చిన్న ఆకేషన్స్ కు తీసుకు వెళ్లడం ద్వారా వారు చదువు పై ఎక్కువ శ్రద్ధ చూపెట్టడానికి ముందుంటార ని అన్ని రంగాలలో ముందుకు సాగుతా రన్నారు. విద్యార్థిని విద్యార్థుల తల్లి దండ్రులు పిల్లల చదువుపైనే గాక ఆటల పాటలు పిక్నిక్ లాంటి ప్రొగ్రామ్స్ కు వారిని ఎంకరేజ్ చేయాలని వారు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఈఓ నిదిన్ రావు , ప్రిన్సిపాల్, వినాదరి వైస్ ప్రిన్సిపాల్ మంజుల విద్యార్థిని విద్యాలతో పాటు పిక్నిక్ టూర్‌కు ప్రయాణించడం జరిగింది.

## వరంగల్‌లో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** వరంగల్‌లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో నేడు జరిగే భారీ బహిరంగ సభను కాం గ్రెస్ పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని కోరుతూ జనగామ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ పార్టి జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని ఏఎస్ఆర్ గార్డెన్‌లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశానికి కోళ్ల రవిగౌడ్ అధ్యక్షత వహించగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగ దీష్ చందర్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లా డడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవ సాయ మార్కెట్ డైరక్టర్లు గాదె రమేష్, తోటకూరి రమేష్, ఎండీ బాషు మియా, కాంగ్రెస్ పార్టి సీనియర్ నాయ కులు, కాంగ్రెస్ గ్రామపార్టీఅధ్యక్షులు పాల్గొన్నారు.

## రెండవ గ్రూపు—3 పరీక్షకు 54.80 హాజరు

### * 6052 అభ్యర్థులు గైర్హాజరు
### * పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూపు సిద్దపేట జిల్లాలో రెండవ రోజు సోమవారం ప్రశాంతంగా ముగిసింది. సిద్దిపేట జిల్లా పరిధిలో పరీక్షకు 54.80 శాతం హాజరైనట్లు జిల్లా అ దనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తెలిపారు. జిల్లా కేంద్రంలో జరిగిన గ్రూపు పరీక్ష కేంద్రాలను జిల్లా అద నపు కలెక్టర్ అబ్దుల్ హామీద్ అకస్మీకంగా తనిఖీ చేశారు. పరీక్ష రాస్తున్న అభ్యర్థులను ఏవైన సమస్యలు న్నాయా అడిగి తెలుసుకున్నారు. ఏలాంటి సమస్యలు తలెత్తకుండ పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ జిల్లాలో గ్రూపు పరీక్ష ప్రశాంతంగా జరిగిందన్నారు. 37 కేంద్రాల్లో 13401 అభ్యర్థులను కేటాయింౘ పేపర్లలో 54.80 శాతంతో 7349 హాజరైనట్లు తెలిపారు. 6052మంది అభ్య ర్థులు గైర్హాజరైన్నారు. పరీక్ష కేంద్రంలో అభ్యర్థులు గం ట ముందుగానే చేరుకున్నారు. వారిని క్షుణ్ణంగా తనికీ చేసి లోనికి అనుమతించారు. జిల్లా అదనపు కలెక్టర్ ప్రభుత్వబాలికల పాఠశాల,మోడల్‌స్కూల్స్, డిల్లీ పబ్లి క్ స్కూల్, జిల్లా పరిషత్ ఇందిరానగర్ పరీక్ష కేం ద్రా లను సందర్శించారు. పరీక్షల తీరును పరిశీలించారు.

## హుస్నాబాద్‌లో కెప్టెన్ లక్ష్మికాంతారావు జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/హుస్నాబాద్ :** మాజీ మంత్రి రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మి కాంతారావు జన్మదిన వేడుకలను అదివారం హుస్నా బాద్ పట్టణంలోని బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నేతలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ దేశ రక్షన రంగంలో పోరాడిన యోదుడిగా మరో అడుగు ముం దుకు వేసి తెలంగాణ ఉద్యంమంలో రాష్ట్ర సాధన కోసం గులాభి జెండను భుజంపై నెత్తుకుని ఉద్యమాన్ని నడిపి రాష్ట్ర సాధించిన నాయకుడిగా కేసీఆర్ కు కుడిభుజంగా పనిచేసిన మహా నాయకు డని వారు పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మెన్ అకుల రజిత వెంకన్న , మాజీ చైర్మెన్ సుద్దాల చంద్రయ్య, పట్టణ అద్యక్షులు అన్వర్ పాషా, అధికారప్రతినిధి ఐలేని మల్లికార్జున్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గంగం మధుకర్‌రెడ్డి , కౌన్సిలర్లు, సుప్రజా, బాగ్యరెడ్డి, గొవింద రవిందర్, మండల మాజీ అధ్యక్షులు బవంగ వెంకట్రాం రెడ్డి, సునిత లక్ష్మ న్ శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కు అందజేత



**ప్రజాపక్షం/కొమురవెల్లి :** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం మర్రిముచ్చాల గ్రా మానికి చెందిన వడ్లకొండ చంద్రకళకు ప్రభు త్వం నుండి మంజూరైన రూ. 11,500 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ పార్టీ సీని యర్ నాయకులు ఏర్పుల మహేష్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులకు సహాయ సహకారాలు అంది ంచిన మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు, జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో అంజయ్య, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నీరు పేద కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేత



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** దీన స్థితిలో ఉన్న నీరు పేద కుటుంబా నికి కేబి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు అందజే శారు. జగదేవ్‌పూర్ మండల పరిధిలోని తిగుల్ గ్రామానికి చెందిన మన్నే శ్రీనివాస్ కుటుంబం ఆత్యంత దీన స్థితిలో ఉండ టంలో మానవత దృక్పధంతో స్పంధించిన కెబి ఫౌండేషన్ చైర్మన్ కామల్ల భూమయ్య సోమవారం కుటుంబ సభ్యులను కలిసి వారి పరిస్థితిపై వివరాలను అడిగి తెలుకుసున్నారు. శ్రీనివాస్‌కు గ్రామంలో ఎలాంటి ఆస్థిపాస్తులతో పాటు ఉండడానికి కూడ స్వంత గూడు లేని పరిస్థితి ఉండటంతో చలించిన ఆయన తన వంతుగా నిత్యవసర వస్తువులను అందజేశారు. మానవాత వాదులు మన్నే శ్రీనివాస్ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

## జిల్లాలో సజావుగా గ్రూప్-3 పరీక్ష

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జిల్లాలో గ్రూప్3 పరీక్ష (పేపర్స్ 1, 2, 3) సజావుగా జరిగాయని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పర్మార్ పింకేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కలె క్టర్ కార్యాలయంలోని స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచిన ఓఎంఆర్ జవాబు పత్రాలను పోలీసుల పర్యవేక్షణలో వారు ప్రభుత్వ వాహ నంలోకి ఎక్కించి సీల్ వేసి అత్యంత జాగ్రత్తగా హైధరాబాద్‌లోని టీజీపీఎస్సీ కార్యాలయానికి తరలించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో ఏసీపీ పార్థసారథి, డీఈవో రాము, సంబంధిత అధికా రులు, పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయంలోని శివుడికి పూజలు

**ప్రజాపక్షం/ఆత్మకూరు:** భారతదేశంలోనే ఏకైక దక్షిణముఖ పంచలింగాల శివాలయంలో కార్తీక మాస పర్వదినాన్ని పురస్క రించుకొని మహా రుద్రాభిషేకాలు, పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని పంచలింగాల శివాలయంలో వేద పండితుడు రవీంద్రశర్మ పర్యవే క్షణలో వేదపండితుల బృందం వేదమంత్రాలతో మహా రుద్రాభిషే కాన్ని ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి దంపతులు నిర్వహించారు.

# వరుణ్ మోటార్స్ మంచి సేవలు అందించాలి

## జిల్లా ఎస్‌పి ఉదయ్ కుమార్ రెడ్డి



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** మెదక్ పట్టణంలో గల వరుణ్ మోటార్స్ లో మారుతి షోరూం నందు నూతన డిజైర్ కారును సోమవారం మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంబించారు. గ్లోబల్ ఎన్ క్యాప్ నిర్వహించిన క్రాస్ టెస్టులో మారుతి సుజుకి కొత్త డిజైన్ 5 స్టార్ రేటింగ్ సాధించింది. పెద్దల భద్రతలో 5 స్టార్ పిల్లల భద్రతలో 4 స్టార్ రేటింగ్ ను ఈ కారు పొందింది. గ్లోబల్ ఎన్ క్యాప్ నుంచి 5 స్టార్ పొందిన మారుతి సుజుకి తొలి మోడల్ ఇదే కొత్త డిజైర్ మోడల్ కు ప్రస్తుతం ముందస్తు బుకింగ్ లు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు వరుణ్ మోటర్ ద్వారా మంచి సేవలందించాలని కోరారు. కస్టమర్లతో ఓపికతో మాట్లాడాలని తెలియజేశారు. వెహికల్ తీసు కునేటప్పుడు తగు జాగ్రత్తలు తెలియజేయాలని సూచించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం శ్రీకాంత్, బ్రాంచ్ మేనేజర్ సికిందర్, టీంలీడర్స్ , రంజిత్ రాజేష్ సాయి కృష్ణ షోరూం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం మండల కార్యదర్శిగా తిప్పారపు శ్రీనివాస్ ఎన్నిక

**ప్రజాపక్షం/బెజ్జంకి :** సిపిఎం మండల కార్య దర్శిగా మండల పరిధిలోని రేగులపల్లి గ్రామానికి చెందిన తిప్పారపు శ్రీనివాస్‌ను సోమవారం పార్టీ కమిటీ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.పార్టీ మండల కమిటీ సభ్యులుగా బొమ్మిడి సాయి కృష్ణ,సంఘం ఎల్లయ్య, బండి చంద్రయ్య,బోనగిరి లింగం,ప్రభాకర్, మల్లేశం,తిరుపతిలు ఎన్నికయ్యారు.ఈ సంధర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహించి గ్రామ గ్రామాన పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు.

# ప్రతి కుటుంబ సమగ్ర సమాచారాన్ని సేకరించాలి

## మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** ప్రతి కుటుంబ సమగ్ర సమాచారాన్ని సేకరించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం, మెదక్ పట్టణం మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సమగ్ర కుటుంబ సర్వేలో కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసుకోవడం జరిగింది. సమగ్ర కుటుంబ సర్వే సంబంధించి కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ప్రజల సహకారంతో సమగ్ర కుటుంబ సర్వే ప్రశాంతంగా కొనసాగుతుందని నిన్నటి వరకు 62.93 సమగ్ర కుటుంబ సర్వే నమోదయిందని 1,37, 673 కుటుంబాలకు, సమగ్ర సమాచారాన్ని సేకరించామని ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా ప్రతి కుటుంబం సమాచారాన్ని సేకరించిన సమాచార ఫార్మ్ లను గోప్యంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

# కొల్చారం పిహెచ్‌సి తనిఖీ







**ప్రజాపక్షం/కొల్చారం :** రోగుల పట్ల సద్భావనతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ సూచించారు. సోమవారం కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నవీన్ కుమార్ లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో ఉన్న గదులన్నింటినీ తనిఖీ చేశారు. అదేవిధంగా స్టాప్ అందరికీ సూచనలు సలహాలు ఇచ్చారు. ఇక్కడ రోగులకు ఇచ్చే సర్వీసు చాలా బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విధంగానే రోజు మీ వీధిలో నిర్వహించుకోవాలని మీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రమేష్, ఆయుష్ మెడికల్ ఆఫీసర్ శ్రీమతి హర్ష, మదన్మోహన్ ఎంపీహెచ్ ఈఓ, యేసుమని పిహెచ్ఎన్, మార్తా సూపర్వైజర్, ఫార్మసిస్ట్ సరిత, ఆరోగ్య కేంద్ర సిబ్బంది మరియు ఫీల్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా లక్ష్మీనరసింహాస్వామి ప్రథమ వార్షికోత్సవం

## దర్శించుకున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ్మా

## పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికిన అర్చకులు







**ప్రజాపక్షం/అల్లాదుర్గం:**మెదక్ జిల్లా అల్లాదుర్గ్ మండలంలో సోమవారం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూ జలు నిర్వహించిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ్మా వారికి అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతంపలికారు. మంత్రిలక్ష్మీనరసింహ స్వామి వారికిప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ, లక్ష్మి నరసింహ స్వామి వారి ఆశీ స్సులతో ప్రజ లందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నారు.ప్రజలలో మమే కమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి, ప్రధాన కార్యదర్శి బాలకిషన్, మెదక్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్య క్షులు బలరాం, సదానందం శ్రీనివాస్, మహేష్ కుమార్,తహసిల్దార్‌మల్లయ్య, సీఐ రేణుకరెడ్డి పాల్గొన్నారు.

# సిఎంఆర్ చెక్కులు అందజేత



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండలంలోని చల్మెడ గ్రామానికి చెందిన కడబోయిన శామవ్వకు 60000, రాగుల పరుశురాంలుకు 40000, రావుల బాబయ్య కు6000, మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ సీనియర్ నాయకులు, తాజా మాజీ సర్పంచ్ చెప్పెట నరసింహారెడ్డి బాధితులకు సీఎంఆర్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ తుమ్మల రమేష్, వార్డ్ నెంబర్లు కోతి రాములు, బొమ్మేనా శ్రీను, తిరుమలస్వామి గుడి నెంబర్లు బాజా రమేష్, తుమ్మల రమేష్, కాకి రాజయ్య,బొమ్మేనా మల్లేషం, ఆకుల తిరుమలయ్య, కడబోయిన కొమురయ్య, రాగుల రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# భాస్కర్‌రెడ్డికి ఘన సన్మానం



**ప్రజాపక్షం/గజ్వేల్:**ఉద్యోగ విరమణ పొందిన పిఆర్టియు వర్గల్ మండల శాఖ మాజీ అధ్య క్షులు భాస్కర్ రెడ్డికి తాను పనిచేసిన చౌదర్ పల్లి పాఠశాల పక్షాన సోమవారం హెచ్ఎం వెంకట రెడ్డి నేతృత్వంలో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా పిఆర్టియు జిల్లా శాఖ ప్రధాన కార్య దర్శి ఆదరాసుపల్లి శశిధర్ శర్మ, మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, నర్సింహారెడ్డి, టీచర్లు బుచ్చిరాములు, కృష్ణారెడ్డి, శైలజ, వెంకటమ్మ, శ్రీపాల్ రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంత్ కుమార్, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొని భాస్కర్ రెడ్డి అందించిన సేవలను కొనియాడుతూ ఘనంగా సత్కరించారు.

# శంకరయ్య మృతదేహానికి నివాళులు

## మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట్ మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శంకరయ్య ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందడం చాలా బాధాకరమని మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షు రాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే సోమవారం నిజాంపేట మండలం రాంపూర్ గ్రామానికి చేరు కొని శంకరయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాట్లాడు తూ, శంకరయ్య చనిపోవడం పార్టీకి తీరని లోటని అన్నారు. పార్టీ కార్యక్రమంలో పాల్గొని పార్టీకి చురుకైన కార్య కర్తగా ఎన్నో సేవలు అందించారని గుర్తు చేశారు. శంకరయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సాను భూతిని తెలియజేశారు. వారి ఆత్మకు శాంతి చేకూ ర్చాలని భగవంతుని ప్రార్థించారు.వీరి వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ సంపత్, మాజీ సర్పంచ్ విజయ్, బిఆర్ఎస్ గ్రామ అధ్య క్షులు.యాదగిరి మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు గౌస్, నాయకులు దుబ్బరాజ గౌడ్, అంజా గౌడ్, ఎల్లం యాదవ్, దుర్గయ్య, మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.